

శ్రీ రవి

చరమదశలో గుర్తుకువచ్చే మధుర స్మృతుల్లా ఆకాశంలో నక్షత్రాలు మిణుకుమిణుకు మంటున్నాయి జోరుగా వీస్తున్న చలిగాలిబాధనుండి తప్పించుకోవడానికై తన చిరిగిన చొక్కాను సర్దుకొంటూ బాటవెంట నడుస్తున్నాడు ఒక శతవృద్ధు బాట కిరుప్రక్కల నున్న మేడల లోనుండి మాటలు, పాటలు వినబడుతున్నాయి అవే అతనికి తోడునీడగా నడుస్తున్నాయి ఈ మేడలలో, మిద్దెలలో నున్న వారంతా శాలువలు, రగ్గులు కప్పుకొని కుంపట్లవద్ద కూర్చున్నారు చలిబాధ తప్పించుకోవడానికి కాని ముసలివాడు మాత్రం తన లక్ష్యసాధనకై బాటవెంట కర్రపోటిమీద నడుస్తున్నాడు తెల్లవారింది పార్కు వద్దకు చేరుకున్నాడు మంచు కురుస్తున్నది చలిగాలి జోరుగానే వీస్తున్నది పార్కుకి ఎదురుగా ఒక మేడ వున్నది దాని మూసిన కిటికీలనుండి గ్రుడ్డివెలుతురు బయటకు వస్తున్నది

మేడముందున్న మెట్లు ఎక్కి మూసి వున్న వాకిలివద్దకు చేరి హిమాలయ పర్వతాగ్రాన్ని అధిరోహించినవారు పొందే ఆనందాన్ని పొందాడు ముసలివాడు మేడ పై భాగంలో రోడ్డువైపుకి పోస్టాఫీసు" అనే బోర్డు తగిలించబడి" వున్నది వృద్ధుడు తన మామూలు ప్రకారం వాకిలి తట్టివేశాడు తన కున్న విశ్వాసం, ఆవేదనలతో చలిని లక్ష్యపెట్టకుండా కూర్చున్నాడు

పోస్టుమాష్టరు ఉత్తరాలను త్వరత్వరగా చదివి జవాను చేతి కిస్తున్నాడు. కమీషనర్ సూపరింటెండెంటు... రామయ్య... భీమయ్య దివాన్ సాహెబ్ లైబ్రేరియన్ అంటూ అనుభవమున్న వానిలా త్వరత్వరగా చదివి జవానుచేతి కిస్తున్నాడు మధ్యలో ఎవరో హాస్యానికి లోపలనుండి "కోచివాన్ ఆలీ" అని చదివారు.

ముసలివాడు లేచి నిలబడ్డాడు ఆతురతతో లోపలకు వెళ్ళి చేయి జాచాడు.

"ఎవరు నీవు?"

"బాబూ! నేనేనండి కోచివాన్ ఆలీని. నన్ను పిలిచారు కదూ? ఉత్తరం తీసుకోవ ".

"వీడు వట్టి పిచ్చివాడండి రోజూ ఉత్తరం ఉత్తర మంటూ దుంప తెంచుతున్నాడు ఒక్కనాడూ ఒక్క ఉత్తర మొచ్చిన ట్లుండదు" అని జవాను పోస్టుమాష్టరుకు ఫిర్యాదు చేశాడు

నిరాశతో వృద్ధుడు వెనుకకు మరలాడు

ఇలా అయిదు సంవత్సరాలనుండి జరుగుతున్నది.

ఆలీ యౌవనములో వేటంటే మహా సరదాపడేవాడు. ఆకాశాన ఎగిరే పక్షిని గూడా గురిచూచి కొట్టేవాడు. చెట్లమాటున దాగిన కుందేలును గూడా యిట్టే పసికట్టేవాడు. రానురాను అది వ్యసనం క్రింద మారింది.

కొంత వయసు ముదిరినతరువాత తన వెనుకటి దురాచారముల నన్నింటిని విడచిపుచ్చి సంయమివృత్తి నవలంబించాడు. భార్య గతించింది. ఉన్న ఒక్క కుమార్తెకు పెండ్లి చేశాడు. ఆమెభర్త సైనికోద్యోగి. ఆమెను వెంటబెట్టుకుని పంజాబు వెళ్లాడు. ఇప్పటికి అయిదు సంవత్సరాలు కావచ్చింది. జాబూ, జవాబూ లేదు. అతడు తన జీవితంలో ఎన్నో జీవులకు ఎడబాటు కల్పించాడు. ఎడబాటులో నున్న బాధ యిప్పు డర్థమౌతున్న దతనికి. ఎప్పుడే పక్షి అయినా నోటితో మేత తెచ్చి తన పిల్ల నోటిలో పెడుతుంటే చూచి ఆనందపారవశ్యంలో మునిగిపోతాడు ఆలీ.

అతని ప్రతిరక్తకణంలో గూడా వేట అనే నిషా జీర్ణించిపోయినప్పటికీ తన కుమార్తె అత్తవారింటికి పోయినప్పటినుండి అతనికి వేటంటే రోత జనించింది. వియోగదుఃఖ మనివారంచుని తెలిసికొన్నాడు. ప్రేమతో ప్రపంచాన్ని జయింపవచ్చునని అర్థమైం దతని కిప్పుడు. తన కుమార్తె మరియమ్మ గుర్తికి వచ్చినప్పుడల్లా అతని కనులవెంట నీరు తిరుగుతుంది. తన కుమార్తె అత్తవారింటికి వెళ్లినది మొదలు ప్రతిరోజూ వేకువజామునే లేచి ఉత్తర మేమైనా వచ్చినదేమో నని పోష్టాఫీసుకు వెళ్లి రిక్తహస్తాలతో తిరిగిరావడం మామూలు. ఇదొక నిత్యకృత్యమైయిందతనికి అతని జీవితములో అతని కెన్నడూ ఉత్తరమంటూ రాలేదు. అయినా అతడు నిరాశ చెందలేదు. కొండంత ఆశతో, విశ్వాసంతో ప్రతిరోజూ పోష్టాఫీసుకు వెడుతూనే యున్నాడు. పోష్టాఫీసుకు అందరికంటె ముందు హాజరయ్యేది అతడే. అది అతని కొక యాత్రాస్థలమైనది.

లోకం అతనిని చూచి నవ్వేది. పిచ్చివాడని హేళన చేసేది. చులకనగా చూసేది. పోష్టాఫీసులోనున్న గుమాస్తాలకు, జవాన్లకు సైతం అతనొక ఆటవస్తువై పోయాడు. అతని పేరిట ఉత్తరం లేకపోయినా ఎగతాళికి "కోచిమాక్ ఆలీ" అంటూ చదివి అతనిని ఉలికించడం మామూలైపోయింది "బాబూ!" అంటూ అతను పోష్టుమాష్టరువద్దకు వెళ్లడం ఉత్తచేతులతో తిరిగివెళ్లడం మామూలై పోయింది.

ఆఫీసర్ల జవాన్లంతా ఉత్తరాలు తీసికొని వెళ్ళడానికి రాకముందే ఆలీ వచ్చి వాకిట్లో కూర్చుని వారి సంభాషణంతా వింటూవుండేవాడు. ఇవ్వాళ మా దొరగారు నన్ను నిష్కారణంగా చెప్పుదీసుకు కొట్టాడనో, మా ఆఫీసరు మంచివాడే గాని పెండ్లాము తగందనో వారు చెప్పుకొనే మాటలు విని జాలిపడేవాడు ఆలీ. ఆఫీసు తెరవగానే మాష్టరుగారికి ఎదురయ్యేది ఆలీ ముఖమే. బక్కపలచగా, వీధిబడిపంతులాగుండే పోష్టుమాష్టరుని చూస్తే గూడా ఆలీకి జాలి వేసేది.

ఒకనాడు ఆఫీసు తెరిచేసరికి మామూలుగా లేచి నిలబడి మాష్టరుగారికి సమస్కరించే ఆలీ నిలబడలే డెందుచేతో.

"పోలీసు కమీషనర్" అని మాష్టరు చదివేసరికి చెప్పుదెబ్బ తిన్నానని చెప్పినతడు వచ్చి ఉత్తరాలు తీసుకొని వెళ్లాడు.

"సూపరింటెండెంటు." అనగానే వారి జవాను వచ్చి ఉత్తరాలు తీసికొన్నాడు. రామయ్య... భీమయ్య వెంకయ్య... ఇలా విష్ణుసహస్రనామాల్లా చదువుకొంటూ పోతున్నాడు మాష్టరు. ఎవరి ఉత్తరాలు వా రందుకొంటున్నారు.

అంతా వెళ్లిపోయారు. ఆలీ లేచి పోష్టాఫీసు కొక దణ్ణంపెట్టి యింటికి మరలాడు. ఈనా డెందుచేతో ఎగతాళికి గూడా అతనిపేరు పిలువలేదు.

"వాడు పిచ్చివాడా?" అని మాష్టరడిగాడు.

"ఎవరండి.? వాడా? వాడు వట్టి పిచ్చివాడండి ఎప్పుడూ ఉత్తరము వచ్చినట్లేదు. రోజూ ఉత్తరం ఉత్తరమంటూ వేధించుకుతింటున్నాడు." అని గుమాస్తా జవాబు చెప్పాడు.

"వీడికి ఉత్తరాలు వ్రాయడాని కెవరు తీరిగ్గా కూర్చున్నారు.?" అని మాష్టరు వ్యంగ్యంగా అన్నాడు.

"వీ డేదో మహాపాపం చేసివుంటాడండి. దాని ఫలిత మిప్పు డనుభవిస్తున్నాడు"

"పిచ్చివాళ్లు తమాషాగా వుంటారోయ్" అన్నాడు మాష్టరు.

"నిజమేనండి. నే నొక పర్యాయం అలహాబాదులో ఒక పిచ్చివాడిని చూశాను. రోడ్డుమీద నున్న చెత్తా చెదారమంతా పోగుచేస్తుంటాడు." అని వంతపలికాడు జవాను.

"నే నొక పిచ్చివాడిని చూచానండి. వాడు రోజంతా వనక్కూ, ముందుకూ నడుస్తుంటాడు?" అని అందుకున్నాడు మరొక జవాను

"నిజమేనండి. నే నొక పిచ్చివాడిని చూచాను. అతడు రోడ్డుమీద పారేసిన కాగితంముక్కలన్నింటినీ ఏరి ప్రోగుజేసి త్వరత్వరగా యిలా చదివి అలా పారేస్తుంటాడు!" అన్నాడొక గుమాస్తా.

ఈ మాటకు మాష్టరు ఉలిక్కిపడ్డాడు. ఆఫీసంతా పిచ్చివాళ్లనుగురించిన వర్ణనలతో నిండిపోయింది అంతా నేను పిచ్చివాడిని చూచానంటే నేను పిచ్చివాడిని చూచానన్నవాళ్లే. తనకు తానొక పిచ్చివాడి నని ఎవరూ తలంచడము లేదు. ఆఫీసరుకి జవానుచేత చెప్పుదెబ్బ తిన్నానన్న జవానుగూడా నే నొక పిచ్చివాడిని చూచానన్నాడు.

చాలా రోజులనుండి ఆలీ పోష్టాఫీసుకు రావడంలేదు. కారణ మేమిటో తెలిసికోవలెననే ఉత్సాహం అందరిలో రేకెత్తింది. ఒక నెలరోజులతర్వాత ఆలీ తిరిగి ఒకనాడు పోష్టాఫీసుకు వచ్చాడు. అతడు చాలా బలహీనంగా నున్నాడు. మృత్యుదేవత అతని ముఖంమీద తాండవిస్తోంది. కన్నులు లోపలకు పెక్కుపోయాయి.

బలవంతంగా శరీరాన్ని పోష్టుమాష్టరు వద్దకు యీడ్చుకొనిపోయి "బాబూ! మరియమ్మవద్దనుండి ఉత్తర మేమైనా వచ్చిందా ?" అని అడిగాడు.

పోష్టుమాష్టరు జవా బివ్వలేదు.

"అయ్యా! నాపేరు కోచిమాక్ ఆలీ అండి ?" అని తిరిగి ప్రశ్నించాడు.

"తెలుసునోయ్! ఆలీ లేదు చూలీ లేదు" అని గుంజుకున్నాడు మాష్టరు.

"క్షమించండి" అంటూ వెనక్కు తిరిగాడు. అతని కన్నులలో నీరు తిరిగింది. నలభై, యాభై సంవత్సరాలు వేటలో గడి


## తెలుగు మెఱుగులు

**గ్రంథకర్త : వేటూరి ప్రభాకరశాస్త్రి,**

తెలుగుదనము, తెలుగు సంప్రదాయాలు తెలుగుభాష అవతరించిన విధము, తెలుగు కేటదనము, తెలుగుకవితాపారమ్యము శాస్త్రి గారి పాతిక ముప్పయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నవి. వెల రు. 2/- తపాలాఖర్చులు 0 7-0.

**మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,**

నెం. 7, తంబుచెట్టి వీధి, మదరాసు.

పిన ఆలీ తనకు తన మరియమ్మమీద వుండే ప్రేమ లోకంలో అందరికీ వుండదని ఆనాడు గ్రహించాడు.

పో“నీ వెక్కడో శనిగ్రహంలా గున్నావు. ఆఖలకు నీ వుత్తరం మే మేమైనా మ్రింగా మనుకొన్నావా?” అని కసరుకొన్నాడు మాష్టరు.

ఆలి మెల్లగా బయటకు వచ్చాడు. అతని హృదయం బాధతో మూలగసాగింది. అయినా అతను పట్టుదలను, విశ్వాసాన్ని, కోల్పోలేదు. అడుగుల చప్పుడై వెనుదిరిగి చూచాడు. జవా నొకడు అతని వెనువెంటనే వస్తున్నాడు.

“చూడు భాయీ!”

జవానుకు ఆశ్చర్యమేసింది. “ఏమిటి?” అన్నాడు

ఆలీ తన బొడ్డునున్న అయిదురూపాయలు తీసి అతని చేతిలో పెట్టి “నీవు నా కొక పని చేసిపెట్టాలి” అన్నాడు.

“ఏమిటి?”

“అదిగో అలా చూడు అక్క డేమి కనిపిస్తున్నది.?” అని ప్రశ్నించాడు.

“ఆకాశము.”

“అవును. 'అదే భగవత్స్వరూపము. అదే సాక్షి. దాని యెదుట నేను నీ కీ అయిదు రూపాయ లిస్తున్నాను. మా మరియమ్మ వద్ద నుండి జాబు వస్తే అది వెంటనే నా కందివ్వు.” అన్నాడు.

“అయితే ని న్నెక్కడ కలుసుకోమంటావ్?”

“నా సమాధివద్ద”

“ఏమిటి?”

“అవును నా సమాధివద్ద. సత్యం నే నింక ఎక్కువకాలం జీవించను. నాకు అంతిమఘడియలు సమీపించాయి. నే నీ జీవితంలో నా ముద్దుల మరియమ్మను చూడలేకపోయాను. అదంతా నా దురదృష్టం” అంటూ ఆలి తన కన్నుల నీరు నింపాడు.

జవాను నళ్ళిపోయాడు. అతని జేబులో అయిదు రూపాయలు మ్రోగుతున్నాయి

ఆలీ తిరిగి పోష్టాఫీసు చాయల ఎన్నడూ కనిపించలేదు. ఇప్పు డతనినిగురించి విచారమెవ్వరికీ లేదు.

పోష్టుమాష్టరుగారి అమ్మాయికి జబ్బు చేసిందని కబురు వచ్చింది. ఆమెను పొరుగూరిచ్చారు. ఆమె కెలాగున్నదో తెలిసికోవలె ననే ఆదుర్దాతో నున్నాడు మాష్టరు టపా వచ్చింది. ఆదుర్దాతో ఉత్తరాలన్నీ గబగబా చదువుతున్నాడు. అతని దృష్టి ఒక కవరుమీద పడింది. దాని మీద “కోచిమాన్ ఆలీ” అనే అడ్రసున్నది. మాష్టరుకి ఆశ్చర్యమేసింది. ఆఉత్తర మతనిచేతికి ఎలెక్ట్రిక్‌షాక్‌లా తగిలింది. నిశ్చేష్టుడైనాడు. ఈ ఉత్తరము కొరకే ఆ ముసలివా డింతకాలాన్నుండి ఎదురుచూస్తున్నదని గ్రహించాడు. ఇది తప్పకుండా అతని కుమార్తెవద్దనుండి వచ్చివుంటుంది.

“లక్ష్మీదాస్?” అని మాష్టరు పిలిచాడు.

“సార్!” (ఇతనే అలీవద్ద అయిదు రూపాయలు పుచ్చుకొన్నది.)—

“ఇదిగో యిది కోచిమాన్ ఆలీఉత్తరం. అత నెక్కడున్నా డిప్పుడు?”

“[illegible]గు. వదకుతాను.”

ఆ. పోష్టుమాష్టరుపేర ఉత్తరమేమీ రాలేదు. కుమార్తెను గురించి చాలా ఆదుర్దాగానున్నాడు. మనస్సంతా చికాకుగానున్నది. అన్నము సహించలేదు. ఒక్కనాడు తన కుమార్తెవద్దనుండి ఉత్తరము రాకపోయినందున వచ్చిన పరిణామ మిది. మరి పాప మా ముసలివాడో? అయిదు సంవత్సరాలనుండి ఉత్తరముకొరకెదురు చూస్తున్నాడు. అత నెప్పుడూ నిరాశ చెందలేదు. ముసలివాని మాట గుర్తికి రాగానే అతని కన్నులు చెమ్మగిల్లాయి. ఇంతలో గడియారం అయిదుగంటలు కొట్టింది. ఎవరో తలుపు తట్టిన శబ్దమైంది. తప్పకుండా ఆ ముసలివాడే అయివుంటాడని మాష్టరు త్వరగా లేచి తలుపు తెరచాడు. దుఃఖాతిరేకముతో పొంగిపొరలుతున్న పితృహృదయం యితరుల దుఃఖాన్ని వెంటనే గ్రహించగలిగింది.

“ఆలీ లోపలకు రా! నీకు ఉత్తరము వచ్చింది.” అన్నాడు.

ఆలీ వంగి కర్రపోటేమీద నిలబడి ఉన్నాడు. అతని కనులవెంట నీరు కారుతోంది. ఆనాడు పోష్టుమాష్టరు కోపపడినప్పుడు కార్చిన కన్నీరులాగున్న దా కన్నీరు. అతనిలో కారిన్య మున్నది. కాని సౌజన్యం దానిని అదిమిపట్టుకొన్నది. అతను మెల్లగా తల పైకెత్తాడు.

అతని కన్నులు చూచేసరికి పోష్టుమాష్టరుకు భయంవేసి కెవ్వన కేక పెట్టాడు.

ఆ కేకకు ప్రక్కగదిలో నున్న లక్ష్మీదాస్ “సార్!” అంటూ లోపలకు వచ్చాడు

పోష్టుమాష్ట రా మాట వినిపించుకోకుండా ఆలీ మాయమైనచోటు తదేక దృష్టితో చూస్తున్నాడు. కొంతసేపటికి తెప్పరిల్లి “ఆలీ ఏడి?” అని ప్రశ్నించాడు.

“అతను చనిపోయాడు. ఆ ఉత్తరం నాచేతి కివ్వండి” అన్నాడు లక్ష్మీదాస్,

“నిజంగానా?”

“నిజమేనండి. అతను చచ్చిపోయి యిప్పటికి మూడుమాసము లైంది.” అంటూ అప్పుడే లోపలనుండి వస్తున్న మరో గుమస్తా బలపరిచాడు.

మాష్టరుగారికి విచారమేసింది. మరియమ్మఉత్తర మింకా డ్రాయరుమీదే వున్నది ఆలీ ఆఖరుపర్యాయంగా లక్ష్మీదాస్‌ను కలుసుకొన్న సంగతి మాష్టరు మాటలసందర్భమున తెలిసికొన్నాడు. అతని కింకా ఆలీహీనస్వరం చెవులలో ప్రతిధ్వనిస్తూనే యున్నది. అతనికి గాబరా పుట్టింది. నే నిందాక చూచింది ఎవరు? ఆలీలాగానే యున్నాడే? నా ఊహే నన్ను దగాచేసి వుంటుందని నిశ్చయించుకొన్నాడు.

ఉత్తరాలు రోజూ వస్తూనే ఉన్నవి. రామయ్యా- భీమయ్యా- అని చదువుతూనే యున్నారు. కాని యిప్పు డెవరూగూడా కోచిమాన్ఆలీ అంటూ ఎగతాళికి చదవటం లేదు. ఉత్తరముయొక్క నిజమైన విలువ యిప్పు డర్థమైంది మాష్టరుకు. ఆ సాయంకాలం లక్ష్మీదాస్, పోష్టుమాష్టరూ, యిరువురూ కలిసి ఆ ఉత్తరాన్ని తీసికొని వెళ్ళి ఆలీసమాధిమీద వుంచి వచ్చారు.

“చూడు లక్ష్మీదాన్ ఇవ్వాళ అందరికంటె ముందు నీ వాఫీసుకు వచ్చావా?

“అవును సార్.” అందరికంటె ముందే వచ్చాను.

“అయితే...”

“సెలవివ్వండి.”

“ఆఁ ఆఁ ఏమీ లేదు. మాష్టరు గుటకలు మ్రింగాడు.

ఇరువురూ యింటికి వచ్చారు. కాని ఆ రాత్రి మాష్టరుకు నిద్రపట్టలేదు. కన్ను మూసేసరికి ఆలీ నా ఉత్తర మంటూ ప్రత్యక్షమౌతున్నాడు.

[హిందీ మాతృక]

ఉత్తమ శైవమతగ్రంథము
**పండితారాధ్యచరిత్ర**
**వెల రు 5-0-0 లు**
ప్యాకింగిపోస్టేజి రూ. 1-4-0.
**ఆంధ్ర గ్రంథమాల**
పోష్టుబాక్సు 212, మదరాసు 1.